

క్రైస్తవ మాసపత్రిక
క్రీ పా వా క్యము
www.preachers training school.com
సెప్టెంబరు
2024
SONY

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. ఆత్మానుసారముగా నడచుట - కె.జి. కుమార్

2. జాగ్రత్త సుమా (Be Careful) - డి. శ్రీధరరావు

3. క్రీస్తు సంఘము అనగా నేమి? - పి. చంద్రశేఖర్

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 131 - కె. సంధ్యారాణి

5. రక్షణ - Salvation - కె.జి. కుమార్


## OWNERSHIP INFORMATION:


| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 6309686167

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.com

# క్రైస్తవవార్త

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 27 సెప్టెంబరు 2024 సంచిక 9


## ఆత్మానుసారముగా నడచుట

క్రీస్తునందు స్థిరముగా నిలుచుటవలన పాప దాస్యమునకు పోలేరు. ఇశ్రాయేలీలు-ఐగుప్తు దాస్యము నుండి విడిపింపబడినను స్థిరులు కానందున మరలా అన్యదేశముల దాస్యమునకు పోయిరి ఇది దేవుని ఉగ్రత వలన జరిగెను. మనలను పాపదాస్యము నుండి క్రీస్తు విడిపించెను అయితే క్రీస్తునందు స్థిరులు కాని యెడల తిరిగి పాపదాస్యమునకు పోవుదుము అప్పుడు రక్షణను, రక్షణానందమును పోగొట్టుకొందుము దావీదు వలే (కీ. 51:10-12). ఫిలిప్పీ సంఘమునకు పౌలుగారి హెచ్చరికనుచూడుడి. "కాగా నా ప్రియులారా, మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము, నా యెదుట ఉన్నప్పుడు మాత్రమే గాక మరి యెక్కువగా నేను మీతో లేని యీ కాలమందును, భయముతోను వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి" (ఫిలి. 2:12).

ఇశ్రాయేలీలు ధర్మశాస్త్రమువలన నీతిమంతులు కావలెనన్నా? క్రీస్తు చనిపోవుట వారికి వ్యర్థమే కదా "ధర్మశాస్త్ర సంబంధులు వారసులైన యెడల విశ్వాసము వ్యర్థమగును, వాగ్దానమును నిరర్థకమగును" (రోమా 4:14), "నేను దేవుని కృపను నిరర్థకము చేయను; నీతి ధర్మశాస్త్రమువలననైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే" (గల. 2:21). సత్యమునకు విధేయులగుటచే క్రీస్తును

కలిగియుందుము. లోకమును వెంబడించుడని 'సత్యము' ఎన్నడు మనకు చెప్పలేదు అంతే కాదు లోకములో సత్యమున్నదని కూడా చెప్పలేదు కదా? అయితే మనలను లోకమర్యాదను ఆచరించుమని ఎవరు కలవరపెట్టుచున్నారనగా లోకులు "**కాబట్టి** సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సుమారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమా 12:1,2). మనస్సు మారకపోవడమువలనను, క్రీస్తునందు స్థిరులము కాకపోవుటచేనని పౌలుగారు రోమీయులను హెచ్చరించుటను మనము చదివియున్నాము.

**శరీరము-ఆత్మ విషయమై అపొస్తులుడిచ్చిన వివరణ:** ఆత్మానుసారముగా సత్యమును ప్రేమించి ఆచరించుటవలనే కదా శరీరేచ్ఛలను జయించగలము. అయితే ఈ శరీరములో నున్నంతకాలము శరీరము మనస్సు కలసి ఆత్మతో పోరాడుచూ ఆత్మను చెరగొనిపోవుచున్నవి, అందువలన దేవుడు తన ఆత్మను సహాయముగా మనకు అనుగ్రహించుచున్నాడు. కనుక ఆత్మచేత నడిపించబడిన యెడల శరీరకార్యములును జయించగలము. అందువలన మనకు దేవుడనుగ్రహించు ఆత్మ ఏమి చేయును? 1) ఆత్మతో బాప్తిస్మము ప్రారంభము (1 యోహా. 3:5, 2), ఆత్మతో ఆరాధించుట (1 కొరి. 12:13, యోహా. 4:24,3), ఆత్మ ద్వారా ప్రార్థించుట (యూదా 21, ఎఫె. 6:18, 4), ఆత్మ ద్వారా కాపాడుట (1 కొరి. 14:15)జరుగును.

ఆత్మసహాయము లేకుండా నీవు సత్యముతో ఆరాధించుచున్నాననునది నీ భ్రమ కాబట్టి నీ భ్రమ అనునది నీ ఆరాధనను ఫలవంతము కానివ్వదు, కాని నీ ఆరాధనను ఫలింపచేయువాడు ఆత్మ.

ఆరాధన అనునది నాకు నేను చేయునది కాదు కాని నా హృదయమును దేవుడే తన ఆత్మ ద్వారా నడిపించు విధమున ఆరాధించుట గాని ఒక మతసంబంధమైన ఆరాధన కాకూడదు. సత్యమును ఆధారము చేసుకుని ఆరాధించు ఆరాధన ఏమనగా- శ్రద్ధ కలిగి వినాలి, పాడాలి, ఇవి క్రీస్తుయొక్క జ్ఞానముతోనైనచో తండ్రికి

ఇష్టకరమగును. "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక. ఆమేన్" (ఎఫె. 3:21).

The meaning Worship. Phil. 3:3

Who worship by the spirit of God, who Glory in Christ Jesus, and who put no confidence in the flesh (Phil. 3:3) without the spirit, True worship is not possible, for he is the one who gives direction, power and life to worship.

(ఎవరు తండ్రిని పరిశుద్ధాత్మని ద్వారా ఆరాధింతురో, ఎవరు క్రీస్తునందు లేక క్రీస్తు ద్వారా తండ్రిని మహిమపర్చుదురో. ఎవరు శరీరముపై ఆధారపడరో అయితే దేవుని ఆత్మ సత్యారాధకునికి సహాయము చేయనిదే యదార్ధముగా ఆరాధించలేరు ఎందుకనగా యదార్ధమైన ఆరాధికుడు ఆత్మతో నడిపింపబడి ఆయన ద్వారా శక్తిని, జీవమును పొంది ఆరాధింతురు)

పరిశుద్ధాత్మ దేవుని సహయము నిశ్చయముగా మనము కలిగి ఉండుటకు ఐదు కారణములను చూతుము. మనము ఏ విధముగా దేవుని అధికార ఉనికిని మనయందు సజీవముగా కలిగియుందుము. ఇది ఏ విధముగా మనయందు ప్రత్యక్షత కలిగియుండును.

**ఆత్మ సంబధమైన జీవన విధానమునకు:** ఆత్మయే జీవింపచేయువాడు. "ఆత్మయే జీవింపచేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి గాని" (యోహా. 6:63), "ఆయనే మమ్మును క్రొత్తనిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమవుటకు మాకు సామర్ధ్యము కలిగించియున్నాడు. అక్షరము చంపునుగాని ఆత్మ జీవింపచేయును" (2 కొరి. 3:6). ఈ ఆత్మ అనునది లేనిచో దేవుని ఉన్నతమైన శక్తి మనయందు వుండదు. ఆదియందు దేవుని శక్తివంతమైన ఆత్మ అగాధ జలములపై అల్లాడుచుండెను (ఆది 1:2). ఇప్పుడైతే ఆ ఆత్మ పునరుత్థానమును జీవమునై యున్నాడు. "మృతులలోనుండి యేసును లేపినవాని **ఆత్మ** మీలో నివసించిన యెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన

మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును" (రోమా 8:11). పౌలుగారు రోమా క్రైస్తవులను ఇట్లు హెచ్చరించుట మనము చూడగలము "కాగా శరీర స్వభావము గలవారు దేవుని సంతోషపరచ నేరరు. దేవుని ఆత్మ మీలో నివసించియున్న యెడల మీరు ఆత్మస్వభావము గలవారేగాని శరీర స్వభావము గలవారు కారు. ఎవడైనను క్రీస్తు **ఆత్మ** లేనివాడైతే వాడాయనవాడు కాడు. క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ **ఆత్మ** నీతివిషయమై జీవము కలిగియున్నది " (రోమా 8:9-10)లో చూడగలము. ఎవనిలో జీవింపజేయు ఆత్మ వుండదో వాడు ఆత్మీయముగా మరణించినవాడే. క్రీస్తు ఏ జీవింపజేయు ఆత్మను పొందినాడో ఆ ఆత్మ నీయందు లేనియెడల, నీ పాటలు విన్న వాక్యము, నీ ప్రార్ధన వ్యర్ధమే.

**నీవు రూపాంతరము పొందుటకు పరిశుద్ధాత్ముడు అవసరము:** దేవుడు మనలను క్రీస్తువలె అన్ని విషయములలో ఎదగాలని ఆశించుచున్నాడు, ఇదే క్రైస్తవ శిష్యరికముయొక్క మూలమును పరిశుద్ధపర్చుటకు మూలమును పరిశుద్ధాత్ముడు మనలో నున్నాడనుటకు సాక్ష్యమునై యున్నది. "మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధికమహిమను పొందుచు, ప్రభువగు **ఆత్మచేత** ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరి. 3:18).

**జ్ఞాన వివేకముల కొరకు పరిశుద్ధాత్మ దేవుడు అవసరము:** (యోహా. 14:26) ఆదరణకర్త వచ్చినప్పుడు ఆయన సర్వసత్యములోనికి నడిపించును. ప్రభు చెప్పినది ఏమనగా. "అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతటతానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి, సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని" (యోహా. 16:13-15).

పరిశుద్ధాత్ముని కలిగి ఆరాధించుటకు దేవునిచేత వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్ముడను గలిగి లేకుండా ఎవ్వడు ఆరాధన చేయలేడు. "ఎందుకనగా శరీరమును

ఆస్పదము చేసికొనక దేవునియొక్క **ఆత్మ**వలన ఆరాధించుచు, క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము" (ఫిలి. 3:3). నిజమైన ఆరాధికుడు మతసంబంధముగా ఆరాధించుటకు రాకూడదు, చేయకూడదు. మనము మన హృదయములలో ఆత్మను కలిగినవారమై ధ్యానించుచూ ఆరాధించుట చేయవలెను.

**దేవుని ఆత్మ కలిగి పరిచర్య చేయుట:** అపొస్తలులు దేవుని ఆత్మ గలిగి సువార్త పరిచర్య చేసిరి, మొదట ఎన్నుకొనబడిన 7గురు పరిచారకులు ఆత్మ కలిగి పరిచర్య చేసిరి దేవుని ప్రజలకు పరిచర్య చేయువారు దేవుని ఆత్మ కలిగినవారై యుండి పరిచర్యచేయువారై యుండవలెనుగదా.

(1) ఆత్మయందు బాప్తిస్మము - Baptism by Spirit యోహా. 3:5 (2) నీయందు వాక్యము నీయందు పనిచేయుటద్వారా ఆత్మ నివసించుట - Indwelling 1 కొరి. 3:16 (3) ఆత్మచే ముద్రించబడుట - Sealing ఎఫె.1:13 (4) ఆత్మచే అభిషేకము - Anointing (5) ఆత్మచే నింపబడుట - Filling (6) ఆత్మ యిచ్చు బహుమానము పొందుట - Gifting అపొ.కా. 2:38

***

# "జాగ్రత్త సుమా" (Be Careful)

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** ఆది. 31:24, మత్త. 6:1, 2 కొరి. 8:7

**పరిచయము:** ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. కృపావాక్యము మాసపత్రిక ద్వారా ఎన్నో ఆత్మసంబంధమైన మేలులు పొందుచున్నారని తలంచుచున్నాము. ముఖ్యముగా మన వాక్యభాగము **"జాగ్రత్తసుమా"** ఈ మాట చాలా సందర్భములలో మాట్లాడుతుంటాము. "జాగ్రత్తసుమా", "జాగ్రత్తసుమి" అనే మాటలు ప్రమాదము ఊహించినప్పుడు, బయటకు పనిమీద వెళ్ళుతున్నప్పుడు తరచుగా ఇలాంటి మాటలు అనుకుంటాము. అయితే భౌతిక విషయములకంటే ఆత్మీయ విషయములో చాల జాగ్రత్తసుమా అనే విషయము అందరు గుర్తించాలి. కొన్ని విషయములు ఇక్కడ గమనించుదుము.

1) దేవుడు చెప్పిన వాటిని **"జాగ్రత్తగా"** గైకొనవలెను: (నిర్గ. 23:13,22, ప్రక. 1:3). దేవుని వాక్యము గైకొనుటలో ప్రతివారు చాలా జాగ్రత్తగా ఉండాలి సుమా (మత్త. 7:24-25).
2) విగ్రహారాధన విషయముల **"జాగ్రత్తగా ఉండాలి"**: (ద్వితీ. 11:13,16; 12:30, 1 యోహా. 5:21). విగ్రహములకు దూరముగా పారిపోవాలి దేవుడు విగ్రహారాధనను సహించడు.
3) ఏమి వినుచున్నామో **"జాగ్రత్తసుమా"**: (మార్కు 4:4, హెబ్రీ 2:1) అనేక రకములు అయిన అబద్ధ బోధలు లోకములో జరుగుచున్నవి వాటిని గైకొనే విషయములో ఏది న్యాయమైనవో గ్రహించి వాస్తవమైన వాటిని అంగీకరించగలగాలి (మత్త.7:21).
4) మనుష్యులకు కనబడవలెనని నీతిక్రియలు చేయకుండా **"జాగ్రత్తపడాలి"**: (మత్త. 6:1). రహస్యమందు చూచుచున్న దేవుడు నీ క్రియలకు తగిన ప్రతిఫలము ఇవ్వాలి అంటే "జాగ్రత్తసుమా"
5) నీవు పొందిన బాప్తిస్మము విషయములో **"జాగ్రత్తసుమా"**: మనుష్యులు కల్పించిన బాప్తిస్మము పొందితే నీకు రక్షణ లేదు వాక్యానుసారమైన బాప్తిస్మము అయితేనే నీకు రక్షణ కలుగును (మత్త. 28:19-20, అపో.కా. 2:38).

6) అబద్ధ ప్రవక్తల విషయములో **"జాగ్రత్తసుమా":** (మత్త. 7:15) ప్రతి బోధను నమ్మక దేవుని వాక్యప్రకారము అయిన బోధలనే నమ్మాలి.

7) నీవు వెళ్లుచున్న సంఘము విషయములో **"జాగ్రత్తసుమా":** ఏ సంఘము అయిన ఒక్కటే అని అనుకోవద్దు క్రీస్తుప్రభువు స్థాపించిన సంఘము క్రీస్తు సంఘము ఆ విషయములో "జాగ్రత్తసుమా" (మత్త. 16:18, అపొ.కా. 20:28).

8) నీవు చేయుచున్న ఆరాధన విషయములో **"జాగ్రత్తసుమా":** దేవుడు ఆత్మయై యున్నాడు కనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను. అంతేగాని ఇష్టము వచ్చినట్లు దేవుని ఆరాధించవద్దు (యోహా. 4:24, మత్త. 15:9).

9) కానుకల విషయములో **"జాగ్రత్తసుమా":** అభివృద్ధి పొందినకొలది కానుకలు ఇవ్వాలి (2 కొరి. 9:6-9). ఎందుకనగా శాస్త్రుల నీతికంటే పరిసయ్యుల నీతికంటే మన నీతి అధికముగా ఉండాలి (మత్త. 5:20). కావున అభివృద్ధి పొందినకొలది ఇవ్వాలి. ఉత్సాహముగా ఇచ్చువానిని దేవుడు ప్రేమించును.

10) ప్రభువు రాకడ విషయములో **"జాగ్రత్తసుమా":** అజాగ్రత్తగా ఉండవద్దు జాగ్రత్త కలిగిఉండాలి (మత్త. 25:1-13). అనుకొనని గడియలో ప్రభువు వచ్చును జాగ్రత్త కలిగిఉండాలి.

11) నీ నోటిమాటల విషయములో **"జాగ్రత్తసుమా":** (సామె. 6:2).

12) బోధించుటలో **"జాగ్రత్తసుమా":** (1 తిమో. 4:13). పులిసిన పిండి విషయములో "జాగ్రత్తసుమా" మరణమున్నది "జాగ్రత్తసుమా", తీర్పు ఉన్నది "జాగ్రత్తసుమా" (హెబ్రీ 9:27).

కనుక ప్రభువునందు ప్రియమైనవారలారా అన్ని విషయములలో మనము జాగ్రత్తగా ఉన్నట్లయితే తప్పకుండా నిత్యజీవమును సంపాదించుకుంటాము లేదా నిత్యనరకమునకు పాత్రులమగుదుము "జాగ్రత్తసుమా".

ప్రభువునందు నీకు ఉన్న నిరీక్షణ విషయములో నీ జాగ్రత్త ఎలా ఉన్నది? ప్రశ్నించుకుందాము. ఒకవేళ నీవు ఇంకా క్రైస్తవుడవు కానియెడల సువార్తకు లోబడి బాప్తిస్మము పొంది జాగ్రత్తపడుము.

అందరికి వందనములు

# క్రీస్తు సంఘము అనగా నేమి?

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

సంఘము అను పదము "ఎక్లేషియా" అను గ్రీకుపదము నుండి ఉద్భవించినది. ఎక్లేషియా అనగా "పిలువబడిన సమూహము" "Called out People" అని అర్థము. సంఘము అను పదమును ఇంగ్లీషులో "Church చర్చ్" అంటారు, చర్చ్ అనగానే ఒక భౌతికమైన కట్టడము లేక భవంతి అను భావాన్ని ప్రజలు కల్గియుండిరి. బైబిలునందు ఇట్టి భావము తెలియపరచబడలేదు. క్రీస్తు సువార్తకు లోబడినవారై, క్రీస్తు రక్తముచేత విమోచింపబడినవారి సమూహమే సంఘముగా పిలువబడినది. బిల్డింగ్ చర్చ్ కాదు దానిని చర్చ్ బిల్డింగ్ అని పిలువవలెను. సంఘమూ కూడుకొను ఒక భవంతి.

క్రీ॥శ॥ 33లో యెరూషలేములో క్రీస్తు తన సంఘమును స్థాపించెను. పెంతుకోస్తు అను పండుగ దినమున 12మంది అపొస్తలులుమీదికి పరిశుద్ధాత్మ దిగిరాగా వారు ఆ ఆత్మ శక్తిచేత అన్యభాషలు మాట్లాడుచుండగా వినినవారు ఆశ్చర్యపడిరి. మరికొందరు వీరు మద్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి. పేతురు 11 మందితో లేచి నిలువబడి, వారికి సువార్తను ప్రకటించెను. ఆ దినమున వాక్యము వినినవారిలో 3000మంది వాక్యమునకు లోబడిరి. వారు పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొంది క్రీస్తు సంఘములో క్రీస్తుచే చేర్చబడిరి (అపొ.కా. 2:1-42).

సంఘము అను పదము క్రొ॥ని॥లో రెండు భావములతో పిలువబడెను 1) సార్వజనికము universal (మత్త. 16:18) 2) స్థానికము Local (రోమా 16:16) క్రీస్తు సంఘము శాశ్వతమైనది (దాని. 2:44) దాని ఎదుట పాతాళ లోకద్వారములు నిలువనేరవని యేసు చెప్పెను (మత్త. 16:18). క్రీస్తు సంఘము కూడా ఒక మతశాఖ అని కొందరి భావన అది నూటికి నూరుపాళ్ళు తప్పు భావన. సంఘము దేవుని సంకల్పములో భాగము (ఎఫె. 1:4-6). సంఘమును క్రీస్తు స్వరక్తమిచ్చికొని, దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను (అపొ.కా. 20:28, ఎఫె. 5:25-27). సంఘము ద్వారా సదాకాలము దేవునికి మహిమ చెల్లించబడవలెను (ఎఫె. 3:20-21). మానవ కల్పిత బోధలు, ప్రమాణాలు, సిద్ధాంతాలు ఇందు ఎన్నడూ కానరావు. దేవుని వాక్యము మాత్రమే బోధించబడును. మానవ సిద్ధాంతాలను క్రీస్తు సంఘము అనుసరించదు

(మత్త. 15:7-9). క్రీస్తుసంఘముయొక్క ఆరాధనతో పశుబలులు, ధూపార్పణలు, వాయిద్య సంగీతములు, భాషలు మాట్లాడుట, సాక్ష్యములు చెప్పుట ఎన్నడు వినియోగించలేదు (రోమా 15:9, 1 కొరి. 14:15, అపో.కా. 16:25, ఎఫె. 5:19, కొల. 3:16, హెబ్రీ 2:12, యాకో. 5:13).

సంఘము క్రీస్తు శరీరమై యున్నది (కొల. 1:18, ఎఫె. 1:23). ఆ సంఘము అను శరీరమునకు ఆయన శిరస్సై యున్నాడు (ఎఫె. 5:23). సంఘము క్రీస్తుకు పెండ్లి కుమార్తెగా ఉన్నది (ప్రక. 19:7, 2 కొరి. 11:2) అనుదినము రక్షింపబడినవారు ప్రభువుచే సంఘమునకు కలుపబడుదురు (అపో.కా. 2:47, కొల. 1:13).

## కొందరు క్రీస్తు సంఘమును వ్యతిరేకించుటకు గల కారణమేమి?

1. సత్యవాక్యమును సరిగా విభజింపకపోవుటవలన (2 తిమో. 2:15)
2. దేవుని వాక్యమును తమ స్వకీయ నాశనము నిమిత్తము అపార్ధము చేయుటవలన (2 పేతు. 3:16)
3. దేవుని వాక్యమును కలిపి చెరుపుటవలన (2 కొరి. 2:17)
4. మానవ కల్పిత సిద్ధాంతములు బోధించుటవలన (మార్కు 7:7-8)
5. దేవుని శక్తినిగాని, లేఖనములను గాని ఎరుగక పొరబడుటవలన (మార్కు 12:24)
6. క్రీస్తుకుగాక తమ కడుపుకే దాసులైనవారు ఇచ్చకపు మాటలను చెప్పుటవలన (రోమా 16:18)
7. సత్యమునకు చెవినీయక కల్పనాకధలను బోధించుటవలన (2 తిమో. 4:3,4)
8. దేవుని వాక్యమునకు కలుపుట తీసివేయుటవలన (ప్రక. 22:18,19)
9. భిన్నమైన సువార్త ప్రకటించుటవలన (గల. 1:6-7)
10. అబద్ధ బోధకులు ప్రభువును విసర్జించి నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుటవలన (2 పేతు. 2:1,3)
11. అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములో ఉన్నందున (1 యోహా. 4:1)
12. క్రూరమైన తోడేళ్ళను బోలిన అబద్ధ బోధకులు వంకరమాటలు పలుకుటవలన (అపో.కా. 20:29-31)
13. సాతాను వెలుగుదూత వేషములో వచ్చుటవలన (2 కొరి. 11:13-15)
14. దేవుని నీతిని ఎరుగక తమ స్వనీతిని స్థాపింపబూనుకొనుటవలన (రోమా 10:3)

15. విశ్వాసము నుండి పతనమగుటవలన (హెబ్రీ 10:20-29)

16. సంఘనాయకులు ఘనతను ఆశించుటవలన (అపో.కా. 20:28-31)

17. లోకసంబంధమైన దురాశలవలన (2 పేతు. 2:18-22)

ప్రియమైన కృపావాక్యము పాఠకులారా మీ అందరికి నా వందనములు. బహుశ్రేష్టమైన క్రీస్తు సంఘములో ఉండి మీరు దేవునిని ఆరాధించవలెనని కోరుచున్నాను. మీరింకను క్రీస్తు సంఘ సభ్యులు కానిచో ఆలస్యము చేయకు వాక్యమును విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, యేసుక్రీస్తు దేవుని కుమారుడని మీ నోటితో బహిరంగముగా ఒప్పుకొని బాప్తిస్మము పొంది, పాపజీవితము నుండి విడుదల పొందండి. క్రీస్తు సంఘములో సజీవమైన రాళ్ళవలె నుండి మందిరముగా కట్టబడండి. సత్యమార్గము నుండి మనలను తొలగించుటకు సాతాను అనేక ప్రయత్నాలు చేస్తాడు. సాధ్యమైనంత ఎక్కువ ప్రజలను తన తోటి నరకపాత్రులనుగా చేయాలనేది వాడి ముఖ్య ఉద్దేశ్యము. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి (రోమా 16:16, 1 పేతు.5:8) మీకందరికి శుభములు కలుగును గాక!

***

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-131

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు. మారుమనస్సును గూర్చి మరికొన్ని విషయములను క్లుప్తముగా నేర్చుకుందాము.

ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను, ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు (అపొ.కా. 17:30).

ప్రియులారా దేవుడు కూడా ఒకప్పుడు అజ్ఞానకాలములందు చూచిచూడనట్లుగా అనగా ఇశ్రాయేలీయులు చేసినటువంటి అనేక తప్పిదములను ఆయన క్షమించాడు. అయితే ఈ కాలములో మాత్రము అది కుదరదు. అందరును మారుమనస్సు పొందవలెనని ఆయన కోరుచున్నాడు. మనము అనేక విషములలో తప్పిపోవుచున్నాము తిండివలన, ధనాపేక్షవలన ఇంకా అనేక అపరాధములు చేస్తూ మారుమనస్సు పొందకుండా వుంటే దేవుడు మనలను ఎలాగున క్షమిస్తాడు.

కొందరు మారుమనస్సు పొందుటకు కూడా అవకాశములేని అపరాధములు చేస్తూ వుంటారు, ఇక అటువంటివారికి రక్షణ అనేది లేదు ఉదాహరణకు ఏశావు.

ఒక పూట కూటి కొరకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేసిన ఏశావువంటి భ్రష్టుడైనను వ్యభిచారియైనను ఉండునేమో అనియు, జాగ్రత్తగా చూచుకొనుడి. ఏశావు ఆ తరువాత ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్లు విడుచుచు దానికోసరము శ్రద్ధతో వెదకినను, మారుమనస్సుపొంద నవకాశము దొరకక విసర్జింపబడెనని మీరెరుగుదురు (హెబ్రీ 12:6,7).

ఇచ్చట ఏశావును మనం గమనించినప్పుడు ఇతడు రెండు తప్పిదములు చేసాడు. ఒకటి ఒక పూటకూటి కొరకు ఆశించి తన తమ్ముడైన యాకోబుకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేసాడు. ఇది చాలా క్షమించరాని నేరం ఎందుకనగా జ్యేష్ఠత్వం అనేది చాలా ప్రాముఖ్యమైనది ఏ కుటుంబములోనైనా తన తండ్రి తరువాత ఆ కుటుంబము యొక్క బరువు బాధ్యతలను మోసేది ఆ ఇంటి పెద్ద కుమారుడే. అలాంటి ఉన్నతమైన దేవుడిచ్చిన స్థానాన్ని కేవలం భోజనం కొరకు తృణీకరించి తనకు రావలసిన దీవెనలను పోగొట్టుకున్నాడు.

ఇక రెండవది అన్యస్త్రీలను వివాహము చేసుకోవటమనేది క్షమించరాని నేరము. ఇది దేవుడు అస్సలు క్షమించలేడు. అందుకే వ్యభిచారి అని పరిశుద్ధాత్మ దేవుడు అనుట జరిగింది. ఏశావు ఆ తరువాత ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్ల విడుచుచు దానికోసరము శ్రద్ధతో వెదికినను, మారుమనస్సు పొందనవకాశము దొరకక విసర్జింపబడెనని మీరెరుగుదురు.

చూశారా ప్రియులారా ఏశావు కన్నీళ్లు విడుచుచు ఆశీర్వాదముల కోసం శ్రద్ధతో వెదికినప్పటికిని మారుమనస్సు పొందుటకు అవకాశము లేకుండా తన రక్షణను కోల్పోయాడు.

కనుక ఈ నాటి క్రైస్తవులముగా మనం ఎంత జాగ్రత్త కలిగి , భయము కలిగి మన క్రైస్తవ జీవితాన్ని కొనసాగించాలో ఆలోచన చేయండి. మారుమనస్సు, రక్షణ అనేటువంటిది ఒకసారి కోల్పోతే మరలా మరలా సంపాదించుకొనేవి కావు.

> మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును (హెబ్రీ 10:26,27).

ప్రియసోదరీ మనం తెలిసీ తెలియక అజ్ఞాన దశలో వున్నప్పుడు చిన్న చిన్న పొరపాట్లు చేసియుంటే వాటిని దేవుడు క్షమిస్తాడు కానీ సత్యమును గూర్చినటువంటి అనుభవజ్ఞానము అనగా పాపం అంటే ఏమిటో కూడా మనకు తెలిసీ కావాలనే ఆ పాపాలను మనం జరిగిస్తూ వున్నప్పుడు దేవుడు ఎప్పుడూ ఆ పాపములను క్షమించడు. ఇక వారు నరకమునకు ఎదురుచూచుటయే.

నరకము అనగా ఇది ఎంత ఘోరమైన శిక్షనో ఆలోచన చేయండి. కనుక మనం ఈ భూమిమీద బ్రతికే కొద్ది సంవత్సరములను దృష్టిలో పెట్టుకొని శరీర సంబంధులుగా అనగా ఈ లోకస్థులు చేసేటువంటి కార్యములను మనము చేయక, ఇంతకంటే గొప్పది దేవుడు మనకిచ్చిన ఆత్మ కనుక మనము శరీర కార్యములను జరిగించక ఆత్మకార్యములను చేసినప్పుడు మనము చనిపోయిన తరువాత కూడ మన ఆత్మ యుగయుగాలు, తరతరాలు దేవునితో సంతోషముగా వుంటుంది అని గుర్తెరిగి నడుచుకోవాలి.

# రక్షణ - Salvation

## మూలవాక్యము:

నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును (మార్కు 16:16).

అందుకు యేసు అతనితో- ఒకడు క్రొత్తగా జన్మించితేనేకాని (యోహా. 3:3-5).

పేతురు- మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ (అపో.కా. 2:38).

## ముఖ్యఉద్దేశ్యము:

భూమిపైన జన్మించిన మానవుడు మరణము తరువాత పరమునకు చేరవలెనని న వానికి క్రీస్తు యేసునందు రక్షణ అవసరము.

## ఉపోద్ఘాతము:

1) నోవహు నీతివలన రక్షింపబడెను. ఆది. 7:1, 1 పేతు. 3:19-21.
2) యేసుక్రీస్తు పాపులను రక్షించుటకు ఈ లోకమునకు వచ్చెను. 1 తిమో. 1:15.
3) మారుమనస్సు పొందుటకై నేను పాపులను పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను. లూకా 5:32.
4) అయితే నేను పాపులను పిలువవచ్చితినిగాని నీతిమంతులను పిలువ రాలేదు. గనుక కనికరమునే కోరుచున్నాను గాని బలిని కోరను అను వాక్యభావమేమిటో మీరు వెళ్లి నేర్చుకొనుడని చెప్పెను. మత్త. 9:13.
5) యేసు ఆ మాట విని - రోగులకేగాని ఆరోగ్యముగలవారికి వైద్యుడక్కరలేదు; నేను పాపులనే పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను. మార్కు 2:17.
6) మార్కు (16:16) దీనికి మీకా ప్రవచనమును చూడుడి: ఆయన నిలిచి యెహోవా బలము పొంది తన దేవుడైన యెహోవా నామ మహాత్మ్యమునుబట్టి తన మందను మేపును. కాగా వారు నిలుతురు, ఆయన భూమ్యంతముల వరకు ప్రబలుడగును. మీకా 5:4, యోహా. 3:3-5, అపో.కా. 2:38.

చర్చనీయాంశము:

I. రక్షణ అనగా ఇంగ్లీషులో సాల్వేషన్ దీనికి అర్థము కాపుదల, విమోచనము, శత్రుభయము నుండి కాపాడుట (ఆశ్రయ పురములను పాతనిబంధనలలో చూడగలము) పాపభయము నుండి, సాతాను భయము నుండి విడిపింపబడుట.

1) రక్షణ అనగా మానవులు తెలిసి తెలియక చేసిన పాపముల ద్వారా వారు పోగొట్టుకున్న దేవుని సహవాసము, నిత్యజీవము, పరలోకము క్రీస్తు ద్వారా తిరిగి సంపాదించుకొనుట.

2) రక్షణ అనగా ఇంగ్లీషులో సాల్వేషన్ ఇది గ్రీకుపదమైన సొటేరియా (45) నుండి మూడు పదములుగా కనబడుచున్నది.

II. వీటిని పరిశీలింతుము.

1) రిడింప్షన్ అనగా విడుదల, బైబ్యాక్ తిరిగి కొనుట క్రీస్తు రక్తముచే (1 పేతు. 1:18-19) పోగొట్టుకున్న దానిని తిరిగి సంపాదించుకొనుట.

ఎ) ఇశ్రాయేలీయుల విడుదలలాంటిది

బి) దేవుడు వారిని ఫరో చేతి నుండి విడిపించుట

సి) సాతాను బంధకముల నుండి విడిపించుట. అపొ. 26:18 కొల. 1:13

2) సాంటిఫికేషన్ అనగా పరిశుద్ధపరచుట, పవిత్రపరచుట మరియు పాపములను కడుగుకొనుట.

ఎ) దేవుడు ఇశ్రాయేలీయులను ఎఱ్ఱ సముద్రములో బాప్తిస్మమిచ్చుట. 1 కొరి. 10:1-4

బి) నోవహు కుటుంబమును నీతివలనను, నీటివలనను రక్షించుట. 1 పేతు. 3:19-21

3) సాల్వేషన్, రక్షణ, నిత్యజీవ ప్రవేశము లేక మోక్షము

ఎ) దేవుడు ఎవరిని విడుదల చేసి పవిత్రపర్చినాడో వారిని నిత్యజీవము కొరకు భద్రపరచుట.

బి) భద్రపరచినవారు నమ్మకస్తులైనచో పరమునకు చేర్చుట.

4) మనలను క్రీస్తు శిలువ సువార్త వలన పిలుచుచున్నాడు. అది ఆయన పరిశుద్ధమైన పిలుపు. 2 తిమో. 1:9-11

5) బాప్తిస్మము ద్వారా పవిత్రపరచుచున్నాడు. అపొ.కా. 22:16, 2:38, హెబ్రీ 10:22

6) ఆయన ఆత్మను మనకనుగ్రహించుటచే మనలను క్రీస్తునందు దాచబడుచున్నాము. 1 కొరి. 3:16, 6:19

**ముగింపు:**

మీరు క్రీస్తులో బాప్తిస్మము పొంది మీ పాపములను కడుగుకొనుటచే పరిశుద్ధ జనముగా చేయబడుదురు లేనిచో పాపులుగా మిగిలిపోతురు. 1 పేతు. 2:9

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ 2024 ఆగష్టు 1

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్ (పురుషులకు మాత్రమే)**
వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం
పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే
విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన **అడ్మిషన్స్ 2024 ఆగష్టు 26**

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

## అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును

స్తుతి కలుగునుగాక

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి
డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.com